# మాండూక్యోపనిషత్



| నిత్యవస్తు ఏకం బ్రహ్మ | తద్వ్యతిరిక్తం అనిత్యం | |
|---|---|---|
| *పరమేశ్వరుడు:*<br>జ్ఞానప్రకాశం,<br>చిత్స్వరూపమ్,<br>నిర్గునపరబ్రహ్మ<br><br>*పార్వతిమాత:*<br>ఊహాశక్తి,<br>మాయ,<br>సగునపరబ్రహ్మ | *కురులు:* ఆలోచనలు, అజ్ఞానం<br>*అమ్మ తలలో పువ్వులు:* వాసనలు, త్రిగుణాలు<br>*పులితోలు:* అహంకారము, జీవుడు<br>*చంద్రవంక:* మనస్సు<br>*ప్రకాశము:* బుద్ధి<br>*పాము:* విషంతో సమానమైన విషయవాసనలు<br>పంచతన్మాత్రలు - శబ్ద, స్పర్శ, రూప, రశ, గంధాలు<br>*పరమేశ్వరుని నడుముకున్న వర:* పంచ కోసాలు (అన్నమయ, ప్రాణమయ, మనోన్మయ, విజ్ఞానమయ, ఆనందమయ)<br>*డమరుకం:* ఆకాశము<br>*వ్రూగుతున్న వూలమాల:* గాలి<br>*వెనుకవున్న సూర్యభింభము:* అగ్ని మరియు కాలం<br>*తలపై గంగ:* నీరు | *పాదాలు:* భూమి<br>*త్రిశులం:* జాగృత, స్వప్న, సుశుప్తావస్థలు<br>*అమ్మ వరిచేతిలో తామరపుష్పం:* వ్యక్త స్వరూపమైన ప్రపంచం<br>*పరమేశ్వరుని అభయహస్తం:* పరమాత్మని శరణం కోరినవారికి ఓంకార తత్వం తెలియచేయటంతో మోక్షం తద్యం<br>*అమ్మ వారి క్రిందికి చూపుతున్న చేయి:* ప్రపంచవ్యమోహంలో వున్న వానికి అధోగతి తప్పదు అని చెప్పుతున్నది<br>*మూడోవాకన్ను:* జ్ఞానదృష్టి<br>*ఎద్దు:* అంతర్ముకమైనవాని ప్రశాంతతను సూచించున్నది<br>*రెండుకన్ను లు:* ప్రపంచదృష్టి<br>*సింహము:* భహీర్ముకమైనవాని అశాంతిని సూచించున్నది |

First Published: *February 2015*

Second Edition: *May 2015*

# గురు ప్రార్ధన

నా తల్లితండ్రులైన పార్వతి పరమేశ్వరులకు తలతాటించి సాష్టాంగ నమస్కారము చేయుచున్నాను.

గురుశ్రేష్టుడైన శ్రీ వ్యాస భగవానులకు, పరమగురువులు శ్రీ ఆది శంకరాచార్యుల వారికి, రమణ భగవానులకు, కరుణాసముద్రులైన సద్గురువులు శ్రీ చలపతిరావు గారి పాదపద్మములకు నమస్కరిస్తున్నాను. జన్మనిచ్చిన తల్లితండ్రుల పాదములకు ప్రణామములు.

దేహప్రదాతలైన తల్లితండ్రులకు, దాతలైన దేవతలకు, అధ్యత్మిక శాస్త్రజ్ఞానప్రధాతలైన ఋషివార్యులకు, సాధనా సౌకర్యప్రధాతలైన తోటి మనుష్యజనులకు, సర్వజీవరాశికి ఋణగ్రస్తుడను. ఈ జీవి తెలిసీ లేక తెలియకుండా చేసిన తప్పులన్నింటిని మన్నించి, నా స్వస్థానమైన పరబ్రహ్మస్థానము చేరుకొనే ప్రస్థానమునకు అనుమతించి, దీవించగలరని కోరుతున్నాను.

# శరణగతి

ధరణి అనే శవం నిలోవున్నధి శివం, చింతించు నిలోవున్న శివం కొరకు

విడిచిపెట్టు శవం యొక్క చింత, శివం శాశ్వతం, శవం అశాశ్వతం

నిలభెట్టలేవు ఈశవం, కనుక నిలభేట్టు నీమనం శివం పైపు

ఇది కవిత్వం కాదు ఏధార్థం, తెలుసుకున్న కైవల్యం

గౌరమ్మ అంతానికటాక్షం, మరువనియ్యకు నీమననం నిరంతరం

ఇది నామనస్సు నుంచి వచిన స్తోత్రం జగధంభనికే అంకితం

## అమ్మ కామాక్షి ప్రసాదమే

## ఈ వ్యాఖ్య.

# మాండూక్యోపనిషత్

సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపమైన ఓంకారతత్త్వము స్తుతించుటయే ఈ మాండూక్యోపనిషత్తులో చెప్పబడియున్నది. అనుష్టుప్ ఛందస్సు. మోక్షాపేక్షతో సాధనచతుష్టయసంపద కలిగిన సాధకుడే ఈ ఉపనిషత్ అధ్యయనం చేయడానికి అర్హత కలిగిన అధికారి.

మండూక్యోపనిషాద్కు ఈ పేరు ఎందుకొచ్చింది? అధ్యాత్మిక దృష్టితో పెద్దలచే అంగీకరించబడి సత్య సాధకులకులైన వారిని సరైన మార్గములో నడిపించటానికి ఉపయోగ పడే విధముగా ఉన్న వివరణ, సద్గురు శ్రీ చలపతిరావుగారు ఇలా వివరిస్తున్నారు. సంస్కృతంలో మండూకము అంటే కప్ప. కప్ప స్వభానికి సంభంధించిన శాస్త్రమే ఈ మాండూక్యోపనిషత్తు. సాధారణంగా కప్ప 8-9 నెలలు పాటు నీటిలోగాని, భురదలోగాని, మురికిగుంటల్లోగాని, రాళ్ళగుట్టల్లోగాని, రాళ్ళమధ్యలోగాని, ఎక్కడైనాసరే అది అలాగే నివసిస్తుంది. అది అక్కడ ఎలా ఉంటుందంటే తపస్సు చేస్తున్నాదా అన్నట్టుగా నిషబ్ధంగా, ఏపని చెయ్యకుండ ఏమీ కోరకుండా అంటే నీష్క్రియంగా, నిష్కామంగ ఉంటుంది, ఆతరువాత వర్షకాలం వచ్చినప్పటికల్ల బయటకి వస్తుంది, వచ్చి కన్నీరుకారుస్తున్న ప్రాణులను వోధారుస్తున్నట్టుగా వర్షంలో మనోహరమైనటువంటి ధ్వనితో భేకభేకలాడుతువుంటుంది. నిజమైనటువంటి మహాత్ములది కూడా ఈ కప్ప స్వభావమే ఎందుకని? ఎందుకంటే జనసమర్ధములేని ఏకాంత ప్రదేశాలలో ఏ హిమాలయ ప్రాంతాలలోనో ఏకాంత ప్రదేశాలను చూసుకొనో, ఏ గుహలలోనో, ఏ రహస్య ప్రదేశాలలోనో వారు ధ్యానామగ్నులై ఆనంధాన్ని అనుభవిస్తుంటారు. ఇలాంటి ఆత్మదృష్టి కలిగినటువంటి పరిపూర్ణ వ్యక్తులు ఆత్మయందే మనస్సుని నిలిపి, ఆత్మలో రమిస్తు ఏ కోరికలు లేకుండా, ఏ కర్మలు చెయ్యకుండా అంటే నిష్కామంగ, నీష్క్రియంగా కేవలం ఆత్మతో అనుసంధానమై, అంటే నేను ఆత్మని అనే భావముతోనే నిరంతరం ఆత్మానభూతిని పొందుతూవుంటారూ. అంటే వాళ్ళు కూడా 8-9 నేలలు తపస్సులో కేవలంగా ఎవ్వరితో సంభంధం పెట్టుకోకుండా ఉంటారు. వర్షాకాలం రావటంతోటే అంటే చాతుర్మాశ్యంలో (ఆషాడాపూర్ణిమ మొధలు - కార్తీకపూర్ణిమ వరకు) ధ్యాన నిష్టవదిలిపెట్టి భహ్య ప్రపంచంలోకి వస్తారు. అలా వచ్చి ధ్యాననిష్టాలో వారు కనుగొన్న సత్యాలను, వారు పొందినటువాంటి అనుభవాలని, అంటే ఆత్మతో అనుసంధనమైతే కలిగే ఆనంధమేదైతే ఉందో ఆ ఆనంధనుభూతిని భహటంగా వారు ఇతరులకు భోధిస్తారు. ఐతే ఎలా భోధిస్తారట? ప్రపంచవిషయ వ్యామోహాల్లో చిక్కివున్న సామాన్యులకు వాళ్ళ యొక్క వాక్కులు, భోధలు ఎలా ఉంటాయంటే కప్పల భేకభేకలులగా ఉంటాయాంట. ఎందుకు మహత్ముల అనుభవాలు సామాన్యులకు

కప్పల భేకభేకలులగా ఉంటాయి? మహాత్ములు కనుగొన్నటువంటి సత్యవిషయాలు ఎవైతే ఉన్నాయో, వారు అనుభవించినటువంటి అనుభూతులు ఎవైతే ఉన్నాయో, వాటిని మనోహరంగా, సున్నితంగా చెప్పటానికిగాని, మనస్సుని కరిగించి ఆహ్లాదధోరణిలో చెప్పటానికిగాని వారికి చేతకాదు, ఎందుకంటే వారు ఆత్మానుభూతిని పొందినతువంటివారేగాని వారు కవులు, పండితులు కారు, సున్నితంగా మాట్లాడటం వారి తెలియదు, వారి అనుభవాన్ని అలా మామూలుగు చెప్పేస్తారు. కాబట్టి తాము తెలుసుకున్నటువంటి సత్యవిషయాలకు ఏమాత్రం మెరుగులు ధిద్ధకుండా, శిల్పసౌంధర్యం లేకుండా కుండభద్దలు కొట్టినట్టుగా చెప్పటమే వారికి తెలుసు. అందుకనే సున్నిత హృదయం కలిగినటువంటి సామాన్యులకు మహాత్ముల యొక్క సత్యవాక్కులు కప్పల భేకభేకలులగా వినపడతవుంటాయి. సాదరంగా పురాణకధలు ఎంతో సున్నితంగా ఆహ్లాదకరంగా వినటానికి సొంపుగా ఉంటాయి. కాని ఆత్మజ్ఞానాన్ని అలా చెప్పుటకు వీలులేదు ఎందుకంటే, ప్రపంచవ్యామోహాల్లో చిక్కి నేను పరమాత్మనేనన్న విషయం మరచిపోయి, అపురూపంగా లభించిన ఈ మానవ జన్మను వ్యర్ధం చేసుకొనేటువంటి వారు సత్యాన్ని గ్రహించాలంటే మెత్తని మాటలతో చేభితే వారి చెవికెక్కదు. వారికి వైరాగ్యం, ఆత్మజ్ఞానం కలగాలంటే చెల్లుమనిపించాల్సిందే.

శాంతి మంత్రం :

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యేమాక్షభి ర్య జత్రాః ।

స్థిరై రంగై స్తుష్టువాంస స్తనూభిః । వ్యశేమ దేవహితం యదాయుః ।

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః । స్వస్తి నః పూషా విశ్వవేదాః ।

స్వస్తి న స్తారక్ష్యో అరిష్టనేమిః । స్వస్తి నో బృహస్పతి ర్దధాతు

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

మొధటి(1) శ్లోకం **"ఓంకరమే"** సర్వం అని వివరిస్తున్నది. రెండోవ(2) శ్లోకం సర్వం **"పరబ్రాహ్మమే"** అని వివరిస్తున్నది.మూడు(3) నుంచి ఆరు(6) వరకు శ్లోకాల్లో **"అవస్థాత్రయ విచారణ"** ద్వారా పరమాత్మ యొక్క **"సాకార-సగున"** రూపాన్ని వివరిస్తున్నది. ఏడోవ(7) శ్లోకం ప్రత్యకమైనది పరమాత్మ యొక్క **"నిరాకార-నిర్గున"** రూపాన్ని వివరిస్తున్నది. ఎనిమిదో(8) శ్లోకం నిషబ్ధంలో నుంచి పుట్టి, నిషబ్ధంలోనే కలసిపోతున్న "ఆకార, ఉకార, మకార" శబ్దంతో పలికే **"ఓంకరము"** మరియు సర్వవ్యపియైన **"పరబ్రాహ్మము" ఒక్కటే** అని చెప్పబడుతున్నది. అంటే "ఓం" అని పిలిస్తే "పరబ్రహ్మ" యొక్క రూపం మన కంటి ముందు మేధులుతుంది అని అర్ధం. తొమ్మిది(9) నుండి పనేండు(12) వరకు పరమాత్మ యొక్క నామమైన "ఓంకార" వివరణ.

# మాండూక్యోపనిషత్ 12 మంత్రములు

1. ఓం ఇత్యేతదక్షరమిదగ్ం సర్వం తస్యోపవ్యాఖ్యానం భూతం భవద్భవిష్యదితి సర్వమోంకార ఏవ !
   యచ్చాన్యత్త్రికాలాతీతం తదప్యోంకార ఏవ !!
2. సర్వగ్ం హ్యేతద్బ్రహ్మాయమాత్మా బ్రహ్మా సో2యమాత్మా చతుష్పాత్ !
3. జాగరితస్థానో బహిష్ప్రజ్ఞ: సప్తాంగ ఏకోనవింశతి ముఖ: !
   స్థూలభుగ్ వైశ్వానరః ప్రధమః పాద: !!
4. స్వప్న:స్థానో2ంతఃప్రజ్ఞా: సప్తాంగ ఏకోనవింశతి ముఖ: !
   ప్రవివిక్తభుక్ తైజసో ద్వితీయః పాద:!!
5. యత్ర సుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి తత్ సుషుప్తమ్ !
   సుషుప్తస్థాన ఏకీభూత: ప్రజ్ఞానఘన ఏవానందమయో హ్యానానందభుక్ చేతో ముఖ:
   ప్రాజ్ఞస్తృతీయ: పాద: !!
6. ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషః అంతర్యామ్యెష యోని: సర్వస్య !
   ప్రభవాప్యయౌ హి భూతానాం !!
7. నాంత:ప్రజ్ఞం న బహిష్ప్రజ్ఞం నోభయత:ప్రజ్ఞం న ప్రజ్ఞానఘనం న ప్రజ్ఞం నాప్రజ్ఞం!
   అదృష్టం అవ్యవహార్యం అగ్రాహ్యం అలక్షణం అచింత్యం అవ్యపదేశ్యం ఏకాత్మప్రత్యయసారం
   ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః !!
8. సో2యమాత్మా2ధ్యక్షరం ఓంకారో2మాత్రం !
   పాదా మాత్రా మాత్రాశ్చ పాదా అకార ఉకార మకార ఇతి !!
9. జాగరితస్థానో వైశ్వానరో2 కార: ప్రధమా మాత్రా !
   ఆప్తేరాదిమత్వాద్ వా ఆప్నోతి హ వై సర్వాన్ కామానాదిశ్చ భవతి య ఏవం వేద !!
10. స్వప్నస్థానస్తైజస: ఉకారో ద్వితీయా మాత్రా !
    ఉత్కర్షాదుభయత్వాద్ వా ఉత్కర్షతి హ వై జ్ఞానసన్తతిం సమానశ్చ భవతి నాస్యాబ్రహ్మవిత్ కులే
    భవతి య ఏవం వేద !!
11. సుషుప్తస్థానః ప్రాజ్ఞో మకారస్తృతీయా మాత్రా !
    మితేరపీతేర్వా మినోతి హ వా ఇదం సర్వమపీతిశ్చ భవతి య ఏవం వేద!!
12. అమాత్రశ్చతుర్థో2వ్యవహార్య: ప్రపంచోపశమః శివో2ద్వైత !
    ఏవమోంకార ఆత్మైవ సంవిశత్యాత్మనా22త్మానం య ఏవం వేద!!

## <u>ప్రధమ: ఖండం</u>

**ఓం ఇత్యేతదక్షరమిదగ్ం సర్వం తస్యోపవ్యాఖ్యానం**

**భూతం భవద్భవిష్యదితి సర్వమోంకార ఏవ !**

**యచ్చాన్యత్త్రికాలాతీతం తదప్యోంకార ఏవ !! (1)**

**<u>విడగొట్టి చదువుట:</u>**

ఓం ఇతి ఏ తద్ అక్షరం ఇదం సర్వం తస్య ఉపవ్యాఖ్యానం,

భూతం భవద్ భవిష్యద్ ఇతి సర్వం ఓంకార ఏవ !

యత్ చ అన్యత్ త్రికాల-అతీతం తద్ అపి ఓంకార ఏవ !!

**<u>ప్రతిపదార్ధం:</u>** ఓం - నిరాకర నిర్గుణ పరమాత్మ; ఇతి - అని; ఏతత్ - అది; అక్షరం - క్షరం కాని, నాశనం లేనిది; ఇదం - ఈ; సర్వం - అంతా; తస్య - దాని యొక్క; ఉపాఖ్యానం - వివరణే; భూతం - గడిచిపోయినది; భవద్ - జరుగుతున్నది; భవిష్యత్ - జరుగబోయేది; ఇతి - అని; సర్వం - అంతా; ఓంకారమేవ - ఓంకారమే; యత్ - ఏ; చ - మరియు; అన్యత్ - అన్యమైనది; త్రికాలాతీతం - మూడు కాలాలకు; తత్ - ఆ; అపి - ఎవరు కూడా; ఓంకారమేవ - ఓంకారమే;

**<u>భావం:</u>** ఈ లోకం మనకు తెలిసినవి, తెలియనివి యావత్తు ఓంకారమే. ఓంకార వివరణ ఏమంటే గతించినవి, ఉన్నవి, రాబోయేవి అన్నీ కూడా ఓంకారమే. మూడు కాలాలకూ అతీతమైనదేదుందో అది కూడా ఓంకారమే.

**<u>వ్యాఖ్య:</u>** ఓం, ఆదిప్రణవనాదం, ఓంకారమే పరబ్రహ్మం యొక్క ఒకే ఒక నామము మరియు సంపూర్ణమైనదిగా గుర్తించవచ్చు. ఎలాగైతే ఒక పిచ్చివానికి పిచ్చినయమైన తరువాత తన స్వస్థితికి వచ్చేస్తాడో, అలాగే అజ్ఞానంలో ఉన్న జీవుడు ఈ దేహమనోబుద్ధుల తాదాత్మ్యం అఖండమైన పరమాత్మ జ్ఞానంతో విడిచిపెట్టిన తరువాత, తాను ఆ పరమాత్మే అని తెలుసుకుంటాడు. ఇన్నాళ్లు కనిపించిన ప్రపంచము కూడా పరమాత్మే వేరొక్కటి కాదు అని తెలుకుంటాడు. అసలు నామరూపాలు లేనివాడే పరమాత్మ. కాని సాధకదశలో ఉన్న జీవునికి పరమాత్మని గుర్తించటానికి ఒక నామము కావాలి అదే **<u>ఓంకారం</u>**.

నామరూపాలంటే ఒక "జీవి లేక వస్తువు" యొక్క చిహ్నముగా(జ్ఞాపకము) గుర్తించవచ్చు. ఎందుకంటే ఒక మనిషి యొక్క రూపం చూస్తే వెంటనే ఆ రూపం యొక్క నామము చెబుతాము. అలాగే నామము చెబితే మనము ఆ నామి యొక్క రూపమును గుర్తుకు తెచ్చుకుంటాము. కనిపించని పరబ్రహ్మముకు ఒక నామము ఇవ్వాలంటే అదే ఓంకారం. ఈ ఓంకారమే "కనిపించేది-కనిపించనిది", "కదిలేది-కదలనిది", "ఊహించగలిగేది-ఊహించలేనిది", "గడిచినది-జరిగేది-జరగబోయేది" అంతా కూడా ఓంకారమే. ఉపనిషత్ ఏమి చెబుతున్నదంటే జీవుడు కూడా ఓంకారమే, పరబ్రహ్మమే. ఓంకారమే శబ్దరూపమైన పరబ్రహ్మము.

కొన్ని ఆలోచనల సమూహమే వస్తువుగా పరిణామం చెందుతున్నది. ప్రతి వస్తువును ఒక నామముతో తెలుసుకోవచ్చు. కనుక ఆలోచనలే ఈ నామరూపాత్మకమైన ప్రపంచము. **"వివిధ ప్రత్యయ గమ్యం విశ్వం"** అన్నారు ఆది శంకరాచార్యులువారు అంటే "నీలో కదిలే ఆలోచనలే ఈ స్థూలంగా కనిపిస్తున్న విశ్వజగత్తు". శబ్ధము యొక్క అర్థము చేత నామరూపాలు గుర్తించబడుతుంది, నామరూపాలు విడదీయలేనివి, ఎందుకంటే రూపం లేనిదే నామము లేదు, ఒకవేళ రూపము ఉన్నా ఆ రూపాన్ని గుర్తించుటకు ఒక నామము కావలిసిందే. శబ్ధమే నామము. **పరబ్రహ్మము సర్వస్వతంత్రుడు కనుక తనకు ఒక ఇచ్ఛ కలిగింది, ఏమని? ఒక్కడుగా ఉన్న తాను అనేకము కావాలనుకున్నాడు. దీనినే బ్రహ్మసంకల్పం అంటారు. ఇదే పరబ్రహ్మములో కలిగిన మొధటి స్పందన సృష్టి ఆరంభమునకు కారణమైంది. ఈ స్పందన వల్ల వచ్చిన కంపనమే ఓంకారమనే శబ్ధము. అన్ని నామరూపాలకు కారణమైనది. కనుక ఓంకారమే సృష్టికి కారణం, వ్యక్త-అవ్యక్త స్వరూపం, ఓంకారం తెలుసుకున్నవాడు అన్ని తెలిసినవానితో సమానం.** ఓంకారమే సర్వవ్యాపి, మార్పులులేని, విభజించలేని, స్వయంప్రకాశమైన, నిత్య ఆనందమైన, నాశనములేని నిత్యసత్యం. ఎలాగైతే ఒక నామముతో వస్తువుని గుర్తించవచ్చో అలాగే ఓంకారంతో పరబ్రహ్మమును గుర్తించవచ్చు.

ఇక ఓంకారము అంటే స్పష్టమైన అర్థమేమిటంటే అది **అక్షరం**. ఇక్కడ అక్షరం అంటే ఎన్నటికి నశించనిది అని అర్ధం. భూత, వర్తమాన, భవిష్యత్ కాలములు మూడు కూడా ఓంకారమే, మూడు(3) కాలాలకు ఆవల ఉన్నది కూడా ఓంకారమే. ఈ అక్షరమైన ఓంకారమే గుణరహితమై **అవ్యక్త పరబ్రహ్మము**, త్రిగుణాలతో(సత్వ, రజస్, తమో గుణాలతో) ప్రపంచముగా కనిపించే **వ్యక్త పరబ్రహ్మము** కూడా ఓంకారమే.

**తాడు పాము ఉదాహరణ విచారణ:**

**"చీకటిలో ఉన్న తాడును చూసి పాము అనుకొని భయపడుట. అదే వెలుగులో చూసినప్పుడు, యదార్థమైన తాడుగానే కనిపించుట, తద్వారా భయం తొలగిపోవుట"**

గురువులు గౌడపాదాచార్యులవారు మాండూక్య కారికలలో సృష్టికి ఇచ్చిన తాడు-పాము ఉదాహరణ. ఈ ఉదాహరణ అర్థం చేసుకునే విధం? ఇక్కడ "చీకటి", "తాడు", "పాము", "వెలుగు", "భయం" అన్న పదాలు అధ్యాత్మిక దృష్టిలో చూసినప్పుడు ఎలా అర్థం చేసుకోవాలి? ఇక్కడ "చీకటి" అంటే పరమాత్మ యొక్క కోరికతో కలిగిన అజ్ఞానం అని అర్థం, అంటే పరమాత్మ తనకు తానే అల్పమైన ప్రపంచ దృష్టితో చూడాలన్న ఆలోచనే "అజ్ఞానం" లేక "జీవభావంగా" చెప్పబడుతున్నది. ఇక్కడ "తాడు" అంటే పరమత్మ స్వతహాగ జ్ఞానస్వరూపం, జ్ఞానం అంటే ఘనిభవించిన జ్ఞాపకాలు/ఆలోచనలు, ఈ ఆలోచనలనే ఒక సమూహం చేసి తాడుగా పెడితే అదే పరమాత్మలోనే పడివున్న ఒక నామరూపాలతో కనిపించే వస్తువు లేక ప్రపంచముగా చెప్పబడుతున్నది. ఎప్పుడైతే అదే పరమాత్మ అజ్ఞాన దృష్ట్యా, అంటే జీవభావంతో చూసినప్పుడు ఆ తాడు అనే వస్తువులో, అంటే తన జ్ఞాన స్వరూపమైన ఆలోచనలను "పాముగా", అంటే ప్రపంచములో కనిపించే "విషయాలుగా" చూస్తున్నాడు. ఇక్కడ తాడులో అంటే ప్రపంచములో, పాము అంటే ప్రపంచము మనల్ని ఆకర్షించే విషయాలు అని అర్థం. ఆ "పాముని" చూసినప్పుడు "భయం" కలిగింది, ఇక్కడ "భయం" అంటే జీవుడు అజ్ఞానంతో ఈ ప్రపంచంలో "విషయాల" వెంటపడితే కలిగేదే మనం పొందే "సుఖ-ధు:ఖాలు" అని అర్థం. కాని వెలుగులో అంటే జ్ఞాన దృష్ట్యా అదే తాడును చూసినప్పుడు అంటే ప్రపంచాన్ని చూసినప్పుడు, అంటే పరమజ్ఞాన స్వరూపుడై పరమాత్మ దృష్టితో తన స్వస్వరూపంలో ఉండి చూస్తే, అజ్ఞాన దృష్టిలో మనకు ప్రపంచంగా కనిపిస్తున్నది తనలోని ఆలోచనలేనని, అది తన స్వరూపమేనని అర్థమైపోతుంది. ఒక్కసారి నిజం తెలిసిన తరువాత "మిధ్య" ఉండే అవకాశమే లేదు ఇక "సుఖ-ధు:ఖాలు" ప్రశ్నేలేదు.

## సర్వగ్ం హ్యేతద్బ్రహ్మాయమాత్మా బ్రహ్మా సో2యమాత్మా చతుష్పాత్ ! (2)

**విడగొట్టి చదువుట:** సర్వం హి ఏతద్ బ్రహ్మా, అయం ఆత్మ బ్రహ్మా, సహ అయం ఆత్మ చతుష్పాత్ !

**ప్రతిపదార్థం:** సర్వం - అంతా; హి - నిజంగా; ఏతత్ - అది; బ్రహ్మా - పరబ్రహ్మాము; అయం - ఈ; ఆత్మ - జీవాత్మ కూడా; బ్రహ్మా - పరబ్రహ్మాము; సహ - అది; అయం - ఇది; ఆత్మ - జీవాత్మ; చతుష్పాత్ - నాలుగు భాగములు లేక పాదములు లేక అవస్థలతో ఉన్నది;

**భావం:** ప్రపంచమంతా పరమాత్మే. జీవుడు, ఆత్మ ఇద్దరు కూడా ఒక్కటే పరమాత్మ. ఇటువంటి పరమాత్మ నాలుగు పరిమాణాలు(భాగాలు) గా చెప్పుకోవచ్చు. ఈ నాలుగు పరిమాణాలలో మొధటి మూడు అబద్ధము నాలుగోవది మాత్రమే సత్యము.

__వ్యాఖ్య:__ ఈ ఓంకారం అనే నామముతో పిలవబడే పరబ్రహ్మస్వరూపాన్ని రెండుగా చెప్పుకోవచ్చు. **“అవ్యక్తబ్రహ్మం”** అంటే నిరాకరనిర్గుణ పరబ్రహ్మం, **“వ్యక్తబ్రహ్మం”** అంటే సాకారసగుణ పరబ్రహ్మం - ఇదే ప్రపంచము. ఇక్కడ గమనించవలసినది ఏమిటంటే రెండూ కూడా ఒక్కటే ఓంకారము. చూసే దృష్టిని బట్టి నిరాకరనిర్గుణ పరబ్రహ్మమును ప్రపంచముగా కూడా చూడవచ్చని అర్థం. ముందు మంత్రములో నామరూపాలతో కనిపించేది కూడా పరబ్రహ్మమేనని చెప్పబడియున్నది. ఈ మంత్రములో ప్రపంచాన్ని చూస్తున్న జీవుడు కూడా పరబ్రహ్మమే అని చెప్పబడుతున్నది. పరబ్రహ్మమును చూపించుట ఎవ్వరికి సాధ్యం కాదుగాని ప్రపంచములో అనుభవాలను బట్టి అందరూ పరబ్రహ్మము ఉన్నది అని మాత్రం స్పష్టముగా తెలుసుకోవచ్చు, ఎందుకంటే ఎవ్వరు “నేను లేదు” అనుకోరుకదా, పరబ్రహ్మం లేదు అనుకుంటే నువ్వు లేనట్లే. **ఈ విషయాన్ని మంత్రంలో ఒక మహావాక్యముగా చెబుతున్నారు. ఋషి యొక్క అపరోక్ష అనుభవం ఏమిటంటే "అయం ఆత్మ బ్రహ్మ". అంటే "జీవాత్మ పరబ్రహ్మమే". ఇక్కడ ఆత్మ అంటే సర్వవ్యాపి అని అర్థం. ఈ మహావాక్యములో "నేను పరబ్రహ్మమే" అన్నది ఈ గ్రంథ కర్త ప్రత్యక్ష అనుభవం.** బ్రహ్మజ్ఞానసంపన్నుడైన ఋషి ఆత్మసాక్షాత్కారము ద్వారా తాను బ్రహ్మమే అని తెలుసుకున్న అనుభవం ఈ మహావాఖ్యం ద్వారా చూపుడువేలుతో తనను తాను చూపించుకుంటూ "నేను బ్రహ్మమునేనని" చాటి చెప్పుతున్నాడు. మనకు నాలుగు వేదాలలో నాలుగు మహావాఖ్యలున్నాయి, నాలుగు కూడా ఒకే విషయన్ని తెలుపుతున్నాయి.

1. సామవేదం - ఛాందోగ్యఉపనిషత్ - "తత్వమసి" - "అది - నేను ఒక్కటే" – ఉపదేశ వాఖ్యం, గురువు సాధకునికి పరబ్రహ్మము గురించి ఉపదేశించేది ఈ మహావాఖ్యం.
2. ఋగ్వేదం - ఐతరేయఉపనిషత్ - "ప్రజ్ఞానం బ్రహ్మ" - "నీయొక్క స్వస్వరూపజ్ఞానం లేక నీ యొక్క ఎరుక పరబ్రహ్మమే" – స్వరూప బోధ వాఖ్యం, పరబ్రహ్మము యొక్క స్వరూపవివరణ ఈ మహావాఖ్యం.
3. యజుర్వేదం - బృహదారణ్యకోపనిషత్ - "అహం బ్రహ్మాస్మి" - "నేను - పరబ్రహ్మము ఒక్కటే" – అనుసంధాన వాఖ్యం, సాధకుని మనస్సు పరబ్రహ్మముపై నిలుపుటకు ఉపయోగపడేది ఈ మహావాఖ్యం.
4. అధర్వణవేదం - మాండూక్యోపనిషత్ - "అయమాత్మాబ్రహ్మ" - "నేను పరబ్రహ్మమే" – అనుభవ బోధ వాఖ్యం, సాధకుడు తీవ్ర నిదిధ్యాసన చేసి సిద్ధిపొంది అపరోక్ష అనుభూతి చెందిన సమయమున సంతోషంతో తాను అనుభవం వ్యక్త పరుచుటే ఈ మహావాఖ్యం.

**శ్రుతి వాఖ్యముల శ్రవనము ద్వారా "తత్వమసి" అని గురుముఖత విని, యుక్తితో "ప్రజ్ఞానం బ్రహ్మ" అని మననము చేసి, శ్రద్ధగా బ్రహ్మానుభూతి కోసం "అహం బ్రహ్మాస్మి" అని నిదిధ్యసన సాగించిన సాధకునికి, “అయమత్మా బ్రహ్మ” అన్న అనుభవం తధ్యం.**

**మహావాఖ్య వివరణ:** సాధనచెతుష్టయ సంపదతో పరోక్ష జ్ఞానం ద్వారా శాస్త్రాలలో సిద్ధుడైన శిష్యునికి గురువు **"తత్త్వమసి"** "ఆది నీవు ఒక్కటే" అని **ఉపదేశం** చేస్తాడు, ఇక్కడ "తత్" అంటే పరబ్రహ్మము, "త్వం" అంటే నీవు అని అర్థం. నిత్యానిత్య వివేకజ్ఞాన సంపన్నుడైన శిష్యుడు ఇప్పుడు భుద్దినుపయోగించి తర్కముతో "త్వం" పదము యొక్క అర్థం విచారణ సాగించే విధం ఈలాగుంటుంది,

**"త్వం" పదార్థ విచారణ:** గురువు "పరబ్రహ్మము నేను" ఒక్కటే అంటున్నాడు కదా, ఇక్కడ నేను అన్నప్పుడు "త్వం" అంటే ఎవ్వరూ?

1. **ఈదేహము నేనా?** సాదకుడు విచారణ ద్వారా ఈ దేహము నేను కాదు అని తెలుసుకుంటాడు. ఎందుకంటే ఈదేహములో ఒకవేల ఒక వేలుగాని చెడిపోతే దానిని తీసివేయ్యలీసొస్తే ఆ వేలు లేకుండా నేను ఉండగలుగుతున్నాను కదా, అంటే నేను దేహము కాదు.
2. **లేక ఈ మనస్సు నేనా?** సాదకుడు విచారణ ద్వారా ఈ మనస్సు నేను కాదు అని తెలుసుకుంటాడు. ఎందుకంటే గాఢ నిద్రలో మనస్సు లేదు కాని నేను నిద్ర మేలుకున్న తరువాత సుఖంగా నిద్రపట్టిన విషయం తెలుసుకోగలుగుతున్నాను కదా, అంటే నేను మనస్సుని కూడా కాదు.
3. **మరి లేకుంటే ఈ భుద్ది నేనా?** సాదకుడు విచారణ ద్వారా ఈ భుద్దిని నేను కాదు అని తెలుసుకుంటాడు. ఎందుకంటే భుద్దిలోని కోరికలను నేను ముందుగానే తెలుసుకోగలుగుతున్నాను ధానికి కావలిసిన ప్రణాళికలు మనస్సుతో ఆలోచించగలుగుతున్నాను కదా, అంటే నేను భుద్దిని కూడా కాదు.
4. **దేహము, మనస్సు, భుద్ది నేను కాదు అని తెలుసుకున్న సాదకునికి వచ్చే అద్భుతమైన ప్రశ్నే మరి "నేనెవ్వరు"?** సాధనచెతుష్టయ సంపద కలిగిన సాదకుని ధీర్ఘ విచారణ చేసి ఈ విధంగా తెలుసుకుంటాడు. నేను దేహం చేసే క్రియాకలాపాలకు, మనస్సు చేసే ఆలోచనలకు, భుద్దిలో కలిగే కోరికలను సాక్షిగా చూస్తున్న జ్ఞాన స్వరూపాన్ని, అంటే నేను కేవలంగా అన్నింటిని తెలుసుకుంటున్న **ప్రజ్ఞను** మాత్రమే.
5. **అంటే మరి అన్నింటిని తెలుసుకునే ఈ ప్రజ్ఞయె బ్రహ్మమా?** అవును "**ప్రజ్ఞానం బ్రహ్మ**" అంటున్నది ఋగ్వేదం, అంటే నాస్వరూపం ప్రజ్ఞయె, "**త్వం**" పదానికి అర్థం **ప్రజ్ఞయె**. ప్రజ్ఞయె నాస్వశ్వరూపం అని తెలుసుకున్న సాదకుడు ఇప్పుడు తీవ్ర మూముక్షుత్వంతో జ్ఞాన దృష్ట్యా అంతర్ముఖమై **"అహం బ్రహ్మాస్మి"** అని ధీర్గ కాలం ఆత్మ విచారణ సాగించినప్పుడు **"విచారణ చేసే సాదకుడు", "విచారణ చెయ్యబడే పరబ్రహ్మము", "విచారణ అనే కార్యము"** మూడు(3) కూడా ఏకమైన స్థితి లేక "**త్రిపుటి ఏకమైన**" స్థితిలో సాదకుడు పొందే అనుభవమే **"అయాం ఆత్మ బ్రహ్మ"** నేను ఆ పరబ్రహ్మము ఒక్కటే అన్న అనుభవం, అదే సమాధి స్థితి. ఇదే మాటలకంధని మహాఅనుభవం జీవుడు దేవుడైయన స్థితి, ఈ స్థీతినే ఓంకార స్వరూపంగా ఈ ఉపనిషాద్ ద్వారా వివరించబడియున్నది.

ఇటువంటి ఓంకారము నాలుగు పాదములు కలది, ఇక్కడ పాదము అంటే తనలోనే ఒక భాగము లేక అవస్థ అని అర్థం. ఇక్కడ అవస్థ అంటే తాత్కాలికంగా కనిపించే అనుభవయోగ్యమైన ప్రక్రియ. అంటే అది సత్యం కాదు గాని కొంచెం సేపు కనిపిస్తుంది - తరువాత మాయమైపోతుంది. అంటే ఈ ప్రక్రియకు ఒక ఆది - అంతం ఉండటంతోపాటు కొంతకాలానికి నశించిపోతుంది. మరల క్రొత్తగా సృష్టించబడినట్లు కనిపిస్తుంది, కొంత కాలం ఉంటుంది - తరువాత మాయమైపోతుంది. ఈ అవస్థలు ఇలా సృష్టి, స్థితి, లయాలతో కూడిన నిరంతరప్రక్రియ, ఈ ప్రక్రియకు మాయ(ఊహాశక్తియే) ఆధారం. జాగృతావస్థలో జీవాత్మని విశ్వుడు అంటారు. స్వప్నావస్థలో జీవాత్మని తైజసుడు అంటారు. సుషుప్తావస్థలో జీవాత్మని ప్రాజ్ఞుడు అంటారు. తురియావస్థ - అసలు అవస్థే కాదు పైనున్న మూడు అవస్థలకు ఆధారమైనది ఇదే పరబ్రహ్మం. ఎలాగైతే పావలా, అర్ధరూపాయిలో ఉంటుందో, అర్ధరూపాయి ముప్పావలాలో ఉంటుందో, ముప్పావల ఒక్కరూపాయిలో ఉంటుందో, అలాగే విశ్వుడు తైజసునిలో నిశ్చయింపబడి, తైజసుడు ప్రాజ్ఞుడిలో నిశ్చయింపబడి, ప్రాజ్ఞుడు పరబ్రహ్మములో కలిసిపోగలడు. నాలుగో భాగమైన పరబ్రహ్మము తెలుసుకోవాలంటే  పైనున్న మూడు భాగాలలో జీవుడిగా వ్యవహరిస్తున్న పరమాత్మ యొక్క అసలు తత్వాన్ని గ్రహించాలి. అలా గ్రహించిన జీవుడు దేహాభిమానం విడిచిపెట్టి విశ్వుడిని తైజసుడిలో కలిపివేసి, తన యొక్క స్వస్వరూపజ్ఞానం చేత తాను పరమాత్మయే అని గ్రహించటం వల్ల తైజసుని ప్రాజ్ఞుడిలో కలిపివెయ్యటంతో జీవుడు సమాధిలో ప్రవేశిస్తాడు, సమాధిలో తన యొక్క స్వస్వరూప అనుభవం కలగటం వల్ల మనస్సు నాశనం కావటంతో పరబ్రహ్మంగా ఉండిపోతాడు. ఇక్కడ పాదము లేక భాగము లేక  అవస్థ కేవలం తురియావస్థ చేరుకొనుటకు ఒక్క పరికరం మాత్రమే, ఇవి నిజంగా భాగాలు కావు.

"సత్-చిత్-ఆనంద" స్వరూపుడు పరమాత్మ. విశ్వుడు, తైజసుడు, ప్రాజ్ఞుడు ముగ్గురు కూడా పరమాత్మ చైతన్యము యొక్క ప్రతిబింబాలే. విశ్వుడు పరమాత్మ యొక్క "సత్"-స్వరూపాన్ని వ్యక్తపరుస్తున్నాడు. తైజసుడు పరమాత్మ యొక్క "చిత్"-స్వరూపాన్ని వ్యక్తపరుస్తున్నాడు. ప్రాజ్ఞుడు పరమాత్మ యొక్క "ఆనంద"-స్వరూపాన్ని వ్యక్తపరుస్తున్నాడు. జీవునికి ఒక్క మనిషి జన్మలో మాత్రమే ఈ మూడు అనుభవాలు ఉండుట అదృష్టం. అందుకే ఒక్క మనిషి జన్మలో మాత్రమే పరమాత్మని అందుకోవచ్చు. ఎందుకంటే మిగిలిన జన్మలలో దేనిలో కూడా ఈ మూడు అనుభవాలు ఒకే జన్మలో కలిగే అవకాశం లేదు. ప్రాజ్ఞుడు పుట్టుచోటే "నేను అన్న అహంకారం (జీవభావన)" పుట్టుచోటు, ఇదే నాలుగో అవస్థయైన తురియమునకు ద్వారము, పరమాత్మని చేరుకొనుటకు మార్గము.  "నేను అన్న అహంకారం (జీవభావన)" పుట్టుచోటు తెలుసుకున్నవాడే జీవన్ముక్తుడు, ఇతనికి మరుజన్మ ఎత్తవలసిన అవసరం లేదు.

# <u>ద్వితీయ ఖండం</u>

**జాగరితస్థానో బహిష్ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి ముఖః !**

**స్థూలభుగ్ వైశ్వానరః ప్రధమః పాదః !!                    (3)**

**<u>విడగొట్టి చదువుట:</u>** జాగరిత-స్థానః బహిః- ప్రజ్ఞః సప్త-అంగః ఏక-ఉనవింశతి ముఖః !
స్థూలభుగ్-వైశ్వానరః ప్రధమః పాదః !!

**<u>ప్రతిపదార్థం:</u>** జాగరితాస్థానః - ఎవరి మండలమైతే జాగృతావస్థయో; బహిః ప్రజ్ఞః - బహిర్ముఖ చైతన్యము; సప్తాంగః - ఏడు అంగములు; ఏకోనవింశతి ముఖః - పంతొమ్మిది నోళ్ళతో; స్థూలభుక్ - స్థూల వస్తువులతో కూడిన జగత్తు అనుభవిస్తున్నది; వైశ్వానరః - విశ్వుడు; ప్రధమః - మొధటి; పాదః - పాదము లేక భాగము;

**<u>భావం:</u>** ఆత్మలో మొధటి భాగము వైశ్వానరుడు అనబడుతున్నాడు. ఈ వైశ్వానరుడి చైతన్యం భాహ్యాముఖంగా ఉన్నది, ఏడు(7) అవయవాలతో, పంతొమ్మిది(19) నోళ్ళతో వైశ్వానరుడు జాగృతావస్థలో భాహ్యాజగత్తును అనుభవిస్తాడు.

**<u>వ్యాఖ్య:</u>** ఈ మంత్రం నాలుగు పాదాలలో మొధటిదైన జాగృతావస్థ యొక్క వివరణ. అవిధ్యను ఆధారముగా చేసుకొని విశ్వజుడు అన్న జీవత్మ, జాగృతావస్థలో స్థూల వస్తువులతో కూడిన భాహ్యా ప్రపంచాన్ని అనుభవిస్తున్నాడు. ఈ భాహ్య ప్రపంచానికి ఏడు అంగములు, పంతొమ్మిది నోళ్ళు ఉన్నాయి.

**<u>ఏడు(7) అంగములు:</u>**

1. **స్వర్గమే వైశ్వానర యొక్క తల.**
2. **సూర్య, చంద్రులే వైశ్వానర యొక్క కళ్ళు.**
3. **వాయువు వైశ్వానర యొక్క శ్వాస.**
4. **అగ్నియే వైశ్వానర యొక్క నోరు.**
5. **ఆకాశమే వైశ్వానర యొక్క శరీరం.**
6. **నీరు వైశ్వానర యొక్క జననేంద్రియాలు.**
7. **భూమి వైశ్వానర యొక్క పాదములు.**

**<u>పంతొమ్మిది(19) నోళ్ళు:</u>**

1. **ఐదు(5) జ్ఞానేంద్రియాలు - చెవి, చర్మము, కళ్ళు, నాలుక, ముక్కు.**
2. **ఐదు(5) కర్మేంద్రియాలు - నోరు, చేతులు, పాదములు, జననేద్రియాలు, విసర్జితేంద్రియాలు.**
3. **ఐదు(5) ప్రాణాలు - ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన.**
4. **నాలుగు(4) అంతఃకరణాలు - మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము.**

ఈ పంతొమ్మిదీ కూడా నోళ్ళుగా చెప్పటానికి కారణము జీవుడు వీటిని ఉపయోగించే స్థూల జగత్తు అనుభవిస్తుంటాడు, ఇవే జీవునికి స్థూల జగత్తు అనుభవించటానికి కావలిసిన ద్వారాలు వంటివి. ఈ మంత్రములో కేవలం విశ్వజుని వివరణ మాత్రం ఇవ్వబడినది, విరాట్ పురుషుని వివరణ కాదు. విరాట్ అంటే ఈశ్వరుడు లేక వ్యక్త ప్రపంచం. విశ్వజుడు అంటే వ్యక్త ప్రపంచాన్ని అనుభవిస్తున్న జీవుడు (ఇక్కడ జీవుడంటే  కేవలం మనుష్యులు మాత్రమే కాదు, ప్రపంచములో చైతన్యంతో కదిలేదంతా కూడా జీవులే). అన్ని జీవుల యొక్క సమిష్టి రూపమే విరాట్ పురుషుడు అంటారు. అందుకే ఏదైతే మన శరీరంలో ఉన్నదో అదే జగత్తులో కూడా ఉన్నది. జగత్తంతా విరాట్ లేక ఈశ్వరుని శరీరం.  మనం కూడా ఈశ్వరుని శరీరంలో భాగమే. కనిపించే ఈ ప్రపంచము విరాట్ పురుషుని యొక్క స్థూల దేహము.  విరాట్ పురుషుని యొక్క సూక్ష్మ దేహము (సమిష్టి అంతఃకారణాలు, సమిష్టి జ్ఞానేంద్రియాలు, సమిష్టి కర్మేంద్రియాలు, సమిష్టి ప్రాణాలు) బ్రహ్మగా చెబుతున్నారు. బ్రహ్మనే హిరణ్యగర్భ అని కూడా అంటారు. విరాట్ పురుషుని యొక్క కారణశరీరం (సమిష్టి వాసనలు) మాయగా(ఉహాశక్తిగా) చెబుతున్నారు, మాయనే ఈశ్వరుడు అని కూడా అంటారు.

వైశ్వానర  అనే పదములో "నర" అంటే ఒక్క వైపుకే తీసుకుపోవుట అని అర్ధం, "విశ్వ" అంటే జాగృతావస్థలో ఉన్న సర్వజీవరాశి.  వైశ్వానర అంటే జాగృతావస్థలో ఉన్న సర్వజీవరాశిని ఒకే వైపుకి తీసుకుపోతుంది. అంటే విశ్వజుడు కేవలం భాహ్యస్పృహ మాత్రమే కలిగియుంటాడు, అందుకే జీవునికి జాగృతావస్థలో కనిపించే స్థూల జగత్తులో అనుభవం కోసం ప్రేరేపణ ఉంటుందని అర్ధం. జాగ్రత్తులో జీవుడు సూర్యచంద్రులు కాలముగా చేసుకొని, పంతొమ్మిది నోళ్ళతో స్థూలజగత్తును అనుభవిస్తుంటాడు. జాగృతావస్థ ఈశ్వర సృష్టి క్రమంలో ఆకరిది, కాని లయ క్రమము దృష్ట్యా చూచినప్పుడు మాత్రం మొధటిది. మిగిలిన రెండు అవస్థలు స్వప్నావస్థ, సుషుప్తావస్థలు జాగృతావస్థని అనుసరిస్తాయి. లయ క్రమాన్ని అనుసరించే  జాగృతావస్థని మొధటి పాదం అన్నారు. ఆత్మసాక్షాత్కారం ఆత్మవిచారణ ద్వారానే సాధ్యం, ఆత్మవిచారణ సాధనచతుష్టయసంపద కలిగిన సాధకునికి మాత్రమే సాధ్యం. సాధకుడు ఆత్మవిచారణ జాగృతావస్థతో ప్రారంభించాలి, ఎందుకంటే జాగృతావస్థలోనే మిగిలిన రెండు అవస్థలు స్వప్నావస్థ, సుషుప్తావస్థల జ్ఞానం ఉంటుంది. ఇది మరో కారణం జాగృతావస్థని మొధటి పాదం అనటానికి. ఆత్మ విశ్వజుడుగా వ్యవహరించినప్పుడు కనిపించే భాహ్యజగత్తు విరాట్ పురుషుని స్థూల శరీరంలో భాగం. ఆత్మ తైజసుడుగా వ్యవహరించినప్పుడు కలగా కనిపించే ఉహ జగత్తు హిరణ్యగర్భుని సూక్ష్మ శరీరంలో భాగం. ఆత్మ ప్రాజ్ఞుడుగా వ్యవహరించినప్పుడు సర్వం కూడా అజ్ఞానంలో మునిగి ఉన్న మాయ యొక్క కారణ శరీరంలో భాగం. విరాట్ పురుషుడే మాయ ప్రభావముచేత మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం వాహనముగా చేసుకొని స్థూల శరీరం ఆశ్రయించి విశ్వజుడు అవుతున్నాడు.

## Thank You for previewing this eBook

You can read the full version of this eBook in different formats:

- HTML (Free /Available to everyone)
- PDF / TXT (Available to V.I.P. members. Free Standard members can access up to 5 PDF/TXT eBooks per month each month)
- Epub & Mobipocket (Exclusive to V.I.P. members)

To download this full book, simply select the format you desire below

Free-Ebooks.net